క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని పద్మశాలీ యువజన సంఘం సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోశిక వినయ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా గోలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బత్తుల యశ్వంత్, సహాయకార్యదర్శిగా గోశిక స్వామి, కోశాధికారిగా ఏ.మల్లికార్జున్, సాంస్కృతిక కార్యదర్శిగా జి.భానుచందర్, క్రీడల కార్యదర్శిగా ఏ.రాజు, గ్రంధాలయ కార్యదర్శిగా జి.సతీష్, కార్యాలయ కార్యదర్శిగా జి.చాణక్య, గౌరవ సలహాదారుడిగా గోశిక బాలనర్సింహ్మలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గోశిక స్వామి, బడుగు యాదగిరి, గోశిక రవీందర్, బడుగు శ్రీరాములు, గోశిక నర్సింహ, సత్తయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామంలో స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆదివారం సర్పంచ్ చిగూరి భిక్షపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేగూరి మల్లేశం , స్వచ్ఛంద సేవ సంస్థ అధినేత బాలసాని అలివేలు జనార్ధన్ యాదయ్య, రవి, రేఖల బాల రాజు, ఎల్లయ్య, అజయ్, విజయ, సుమంత్, బాలకృష్ణ, యాదయ్య పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : మహా పడావ్ ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరయ్య అన్నారు. పట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సీఐటీయూ జిల్లా కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుంచి కార్మికుల, ప్రజలకు నష్టం చేసే విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ యాజమాన్యాలకు దేశ సంపదను దోచి పెడుతుందని విమర్శించారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, తుర్కపల్లి సురేందర్, బోడ భాగ్య , జిల్లా కమిటి సభ్యులు గాడి శ్రీనివాస్, పోతరాజ్ జహంగీర్, మాతయ్య, దాను, వెంకటేష్ పాల్గొన్నారు.

టార్పాలిన్ల పంపిణీ

యాదగిరిగుట్ట: ఇటీవల కురిసిన వర్షాలకు యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీలో పలువురి గుడిసెలు, ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి సహకారంతో టార్పాలిన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాటూరి బాలయ్య గౌడ్, సతీష్ భట్, ఎరుకల వెంకటేష్‌గౌడ్, పసుపునూటి మురళి, స్వామి, కృష్ణ, చండీశ్వర్, నాగరాజు, జగదీష్, బ్రహ్మ చారి, కోటేష్, అంజయ్య, బాల కోటయ్య, జాన్ బాబు పాల్గొన్నారు.

లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేత

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో 50మంది యువకులకు లెర్నింగ్ లైసెన్స్‌లను డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు గునగంటి బాబురావుగౌడ్, ఆరె శ్రీధర్‌గౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఇంటి స్థలం ఇచ్చే వరకు పోరాటం ఆగదు

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించే వరకు సీపీఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు అన్నారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ ఇంటి స్థలం పోరాట కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోక్, సబిత, అభిలాష్, రమేష్ మల్లేశం, వాహబ్, పూజిత పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

బీబీనగర్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పంజాల రామాంజనేయులుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్యామ్‌గౌడ్, బాలకృష్ణ, పెంటయ్య, ఆగమయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

భర్త కనిపించడం లేదని భార్య ఫిర్యాదు

తుర్కపల్లి: తన భర్త కనిపించడం లేదని భార్య తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీబీనగర్‌కు చెందిన ఆరే రవీందర్ కొన్ని నెలలుగా తుర్కపల్లి మండలంలోని మాధాపూర్‌లో తన అత్తగారి ఇంటి వద్ద ఉంటున్నాడు. కాగా ఈ నెల 1వ తేదీన రవీందర్‌కు, అతడి భార్య భార్గవి మధ్య ఇంట్లోకి నిత్యావసర సరుకులు తెచ్చే విషయమై గొడవ జరిగింది. అదే రోజు రాత్రి ఇంట్లో అందరూ భోజనాలు చేసి నిద్రించారు. ఉదయం లేచి చూసేసరికి రవీందర్ కనబడలేదు. అతడి ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ వస్తుండడంతో బంధువులు, తెలిసిన వారి వద్ద వాకబు చేసినా ఆచూకీ లభించకపోవడతో ఆదివారం భార్గవి తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక

చౌటుప్పల్ : పట్టణ కేంద్రానికి చెందిన పెద్దగోని రమేష్ ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

జయశంకర్ ఆశయసాధనకు కృషిచేయాలి



భువనగిరిటౌన్ : జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయికులు



భువనగిరిటౌన్ : శ్రీ కృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో..



మోత్కూరు: జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



వలిగొండ : జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించిన కంచర్ల రామకృష్ణా రెడ్డి



చౌటుప్పల్ : గ్రంథాలయంలో..

భువనగిరిటౌన్ : తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా గ్రంథాలయంలో జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటాకి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొలుపుల అమరేందర్, కిరణ్, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి ఉన్నారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి, గిరిధర్, రాజు, కృష్ణ చారి పాల్గొన్నారు.

శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో..

భువనగిరి : శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రొఫెసర్ జయ శంకర్, బీఆర్ఎస్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కొనపూరి సాంబశివుడు జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అమరవీరుల స్తూపం వద్ద వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనపూరి కవితారాములు, ఓయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ తొట్ల స్వామి, శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్, భువనగిరి జెడ్పీటీసీ బీరు మల్లయ్య, సంఘం ఉపాధ్యక్షుడు గుండెబోయిన సురేష్, బీఆర్ఎస్ నాయకులు నరాల వెంకటస్వామి యాదవ్, అయోధ్య యాదవ్, సంఘం కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి అవుశెట్టి రమేష్, ఆనంద్, శ్రీశైలం, దశరథ, మోహన్‌రెడ్డి, అంజనేయులు, లింగస్వామి పాల్గొన్నారు.

వలిగొండ : ప్రొఫెసర్ జయశంకర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని శ్రీ వేంటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆయన జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మామిళ్ల రత్నయ్య, ఎమ్మె లింగ స్వామి, కొండూరు వెంకటేశం, బటిపాముల సత్యనారాయణ, పబ్బు వెంకటరమణ, బటిపాముల ప్రభాకర్, కళ్లెం మారయ్య, లక్ష్మయ్య భిక్షపతి, ఎక్కల దేవి శ్రీనివాస్, పోలేపాక సత్యనారాయణ, జానకి రాములు పాల్గొన్నారు.

ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలో ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ కూతురు తాడోజు ఆరాధ్య పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సభ్యులు బుర్ర శ్రీనువాస్ గౌడ్, సభ్యులు ఎస్ఎన్‌చారి, వెలిమినేటి జహంగీర్, దబ్బేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిమ్ముల సుధీర్‌రెడ్డి, సర్పంచ్‌లు మేడబోయిన గణేష్, పూడూరి నవీన్, జూపల్లి భరత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షుడు తొగిటి బ్రహ్మం, శివకోటివేలు, సత్యనారాయణ, వెంకటాచారి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రొఫెసర్ జయశంకర్ నేటి తరాలకు ఆదర్శప్రాయుడని గ్రంథాలయ కమిటీ చైర్మన్ ఉడుగు మల్లేష్‌గౌడ్, తంగడపల్లి మాజీ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరాచారి, స్వర్ణకార సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసోజు భిక్షమాచారి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని గ్రంథాలయం, స్వర్ణకార సంఘం, తంగడపల్లిలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాదీఖానా చైర్మన్ ఎండీ.ఖలీల్, గ్రంథాలయ కమిటీ డైరెక్టర్లు గోశిక రవీందర్, బొబ్బిళ్ల శ్రీనివాస్, ఎండీ.ఇబ్రహీం, ఆయా సంఘాల నాయకులు రాజారత్నం, ముత్యాలు, ముత్యం, సంతోష్, సంపూర్ణాచారి, కిశోర్‌చారి, బ్రహ్మాచారి, వెంకటాచారి, నర్సింహ చారి, భిక్షమాచారి, కృష్ణ, కృష్ణ, శేఖర్, నర్మద, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

గుండాల: మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఆదివారం పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పశురాములు, గిరిబాబు, రాములు, మల్లయ్య, సురేష్, యాదయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామంలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

గుండాల: మండలంలోని సుద్దాల గ్రామంలో కైగౌడ్ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్, శ్రీనివాస్, వెంకటేష్, అయిలయ్య, మల్లయ్య, సోమయ్య, మహేష్, అమరేందర్ పాల్గొన్నారు.

చేతి కర్రలు అందజేత

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల గ్రామంలోని వృద్ధులకు ఆదివారం ఆరుట్ల కమలాదేవి-రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేతి కర్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ ఆరుట్ల సుశీలాదేవి, సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీధర్, శ్రీను, శ్రీరాములు, ఉప సర్పంచ్ కొమ్ము నరేష్, పంచాయతీ కార్యదర్శి వినోద్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్ పాల్గొన్నారు.

యువతి అదృశ్యం.. కేసు నమోదు

రామన్నపేట: మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన దండిగ అశ్విని ఆదివారం అదృశ్యమైనట్లు ఎస్ఐ ఎం. లక్ష్మయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ మండల కేంద్రంలోని అప్పాజీపేట గ్రామానికి చెందిన నారబోయిన శంకర్ కుమార్తె అశ్వినికి 2023, జూన్ 9న రామన్నపేట మండలంలోని పల్లివాడకు చెందిన దండిగ సాయి కుమార్‌తో వివాహం జరిగింది. ఆదివారం సాయి కుమార్ పొలం పనులకు వెళ్లగా ఇంటి వద్ద అశ్విని అత్త, ఆడపడుచు మాత్రమే ఉన్నారు. ఉదయం 11.30గంటల సమయంలో అశ్విని కిరాణ దుకాణానికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాలేదు. ఆమె కోసం బంధువులు, పరిచయస్తుల ఇండ్లలో వెతికారు. అయినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో భర్త సాయికుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఐ డి.నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళి



భువనగిరి : కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మందుల సామేల్

భువనగిరిటౌన్ : పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రాం వద్ద ఆదివారం ప్రజా యుద్ధనౌక గద్దర్ చిత్రపటాకి పూలమాలవేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బర్రె జహంగీర్, కల్లూరి మల్లేశం, భట్టు రామచంద్రయ్య, సున్నం నర్సింహా, బాలరాజు, స్టాలిన్ ఉన్నారు.

భువనగిరిటౌన్ : ప్రజా సమస్యలపై ఆట, పాట ద్వారా ప్రజలను చైతన్యం చేసి వామపక్ష ఉద్యమాలు, సామాజిక ఉద్యమాలను బలపరచడంలో గద్దర్ చేసిన కృషి గొప్పదని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మృతికి సీపీఎం జిల్లా కమిటీ సంతాపం తెలియజేస్తుందని తెలిపారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చింతల సాయిబాబ, దేవయ్య, నవీన్, రాజయ్య, కృష్ణ, ఎర్ర జాన్సన్, విజయ్‌కుమార్, అంజయ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతికి సంతాపం తెలుపుతూ పలువురు నాయకులు ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంగిశెట్టి క్రిస్టఫర్, సాయిని యాదగిరి,సూరారం మధు, పోలేపాక రాజు, చంద్రగిరి రాము, మిర్యాల భాస్కర్, మల్లికార్జున్,మధు, బుడ్డ బాలయ్య, బబ్బులు లోకేష్ పాల్గొన్నారు.

మోత్కూరు: గద్దర్ మృతికి సంతాపం తెలుపుతూ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనువాస్ గౌడ్ మాట్లాడుతూ గద్దర్ ఆశయసాధనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు నిమ్మల శ్రీనువాస్‌యాదవ్, సోమేశ్వర్, ముత్తయ్య, నరేష్, నవీన్, యాదగిరి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల ఉప్పలయ్య, సతీష్ చారి పాల్గొన్నారు.

గుండాల: మండల కేంద్రంలో ఆదివారం గద్దర్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి.షర్ఫోద్దీన్, నాయకులు డి.రమేష్, పరశురాములు, పాషా, రమేష్, షిరాజుద్దీన్, వెంకన్న, అంజయ్య, శ్రీనివాస్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మృతికి సంతాపం

యాదగిరిగుట్ట: ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. గద్దర్ తన ఆట, పాటలతో లక్షలాది మంది అభిమానాన్ని సంపాదించుకున్నారన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని తెలిపారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

మోటకొండూర్: డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అక్రమాలకు పాలుపడుతున్నారని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విప్‌పై బీర్ల అయిలయ్య చేసిన విమర్శలను ఆయన ఖండించారు. కార్యక్రమంలో ఎగ్గిడి బాలయ్య, ఎగ్గిడి కృష్ణ, అనంతుల జంగారెడ్డి, ఎండీ బురాన్, జివిలికపల్లి వెంకటేష్, గంధమల్ల మధు, బొట్ల శ్రీనివాస్, గణేష్ ఉన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

మోత్కూరు: అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఇంజ ప్రశాంత్ అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా మోత్కూరులో ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు అరెస్టయినవారిలో పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ రైల్వే స్టేషన్‌గా యాదాద్రి



మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్, చిత్రంలో హరిశంకర్‌గౌడ్, పడాల శ్రీనివాస్ తదితరులు

యాదగిరిగుట్ట: యాదాద్రి రైల్వే స్టేషన్ మోడల్ రైల్వే స్టేషన్‌గా రూపుదిద్దుకోనుందని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. భువనగిరి మండలం రాయగిరిలోని యాదాద్రి రైల్వే స్టేషన్‌కు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా శంకుస్థాపన సందర్భంగా యాదగిరిగుట్టలోని యాదాద్రీశుడి వైకుంఠ ద్వారం చెంత పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం మోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ తాను 2015లో ఎంపీగా ఉన్నప్పుడు యాదాద్రికి వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని, ఈ ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం ఎంఎంటీఎస్‌ను పొడిగించడానికి కృషి చేసినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రోద్బలంతో కేంద్రాన్ని ఒప్పించి ఎంఎంటీఎస్ ప్రాజెక్టు వ్యయాన్ని మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరించేలా ఒప్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూదగాని హరిశంకర్‌గౌడ్, పడాల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు తిరుమల క్రిష్ణ, గుంటిపల్లి సత్యం, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు బోనగిరి శ్యాంసుందర్, మండల అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్‌గౌడ్, భువనగిరి పట్టణ అధ్యక్షుడు ఉమాశంకర్‌రావు, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజమణి, బీజేపీ నాయకులు అక్కళ్ల భాస్కర్‌రెడ్డి, సూదగాని ఉదయ్ కిరణ్, పులి నరేష్, పల్లె నరేందర్, మాచన రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప బోనాల పండుగ



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదివారం కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప కామరాతి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పువాయిద్యాలతో ప్రదర్శనగా వెళ్లి అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోటె రజిత రాజు, కురుమ సంఘం నాయకులు గొరిగె నర్సింహ, తంగెళ్ల దశరథ, కాలిన సతీష్, రాసూరి సత్యనారాయణ, మల్లేశ్, బుగ్గ లక్ష్మయ్య, మోటె మహేశ్, గొరిగె జంగయ్య, మైల జంగయ్య, తంగెళ్ల సతీష్, మైల బీములు, జెట్ట రాజు, విజయ్, బుగ్గ బాలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బాబాల నిశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌కార్యకర్తలు ఆదివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అందెల హరీష్, ఎంపీటీసీ బందారపు సుమలత లక్ష్మణ్, ఉప్పునూతుల వెంకటేశం, బుర్రి రమేష్ రెడ్డి, ప్యాట చంద్రశేఖర్, సాగర్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ పల్లెర్ల భాగ్యమ్మ రాజు ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ ,బాల నర్సింహ, బోళ్ల శ్రీనివాస్, గరిసె రవి ,కనకాల కిష్టయ్య, సుధాకర్, పల్లెర్ల రామ్ చెంద్రమ్, యాదగిరి, లక్ష్మినర్సు, ప్రవీణ్ , బంటిని సత్యనారాయణ, సాయి పాల్గొన్నారు.

మానవ జీవనంలో కులవృత్తులు కీలకం



పుస్తకాన్ని ఆవిష్కరింపజేస్తున్న గౌరీశంకర్

చౌటుప్పల్ : మానవ జీవన ప్రయాణంలో కులవృత్తుల పాత్ర ఎంతో కీలకమని, వాటిని వెలకట్టలేమని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలేపై వనపట్ల సుబ్బయ్య రచించిన 'బహుజన బాహుట', దామెర రాములు రచించిన 'నేను సావిత్రిబాయి పూలే మాట్లాడుతున్నాను' దీర్ఘ కవితల పుస్తకాలను ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలో కాలివాహనుడు సిలివేరు యాదయ్యచే ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతివృత్తిదారుల బాధలు, గాధలను చరిత్రగా మలిచి బహుజనుల కోసమే జీవితాలను అంకితం చేసిన జ్యోతిబా పూలే, సావిత్రిబాయిపూలే నేటి సమాజానికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో సిలివేరు కృష్ణ, వీరయ్య, ఊషయ్య, సిలివేరు నర్సింహ, శేఖర్, గాలయ్య, నారయ్య, సత్తయ్య, నర్సింహ, జంగయ్య యాదయ్య ఉన్నారు.

ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములపై హక్కులు కల్పించాలి

రామన్నపేట : జీవాలను పెంచుకోవడానికి గ్రామాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములపై గొర్రెల మేకల పెంపకందారులు, యాదవ సంఘాలకు హక్కులు కల్పించాలని అఖిలభారత యాదవ మహాసభ జిల్లాఅధ్యక్షుడు లొడంగి గోవర్ధన్‌యాదవ్, ప్రముఖ విద్యావేత్త తిరుగుడు మల్లికార్జున్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలోని మల్లికార్జునగార్డెన్స్‌లో జరిగిన యాదవ మండల మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్రనాయకుడు అయోధ్యయాదవ్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు ఆనంద్, యూత్‌విభాగం జిల్లాఅధ్యక్షుడు చంద్రవంశీ, సర్పంచ్ రేఖ యాదయ్య, దుర్గయ్య, నీల ఐలయ్య, కల్లూరి నాగేష్, బలరాం, మల్లేశం, వెంకటేశ్వర్లు, బోయిని ఆనంద్, నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సంబరాలు

యాదగిరిగుట్ట: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆర్టీసీ కార్మికులు ఆదివారం యాదగిరిగుట్ట డిపోలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో లవ్వయ్య, శ్రీను, నరసింహ, రుకముద్దిన్, రాజు, వైవై గిరి, కేటీ రెడ్డి, శంశోద్దిన్ తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం చాలా సంతోషంగా ఉందని ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రటరీ నల్లమాస జగదీష్‌గౌడ్, టీఎంయూ డిపో సెక్రటరీ గున్నా ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి డిగ్రీ కళాశాల 1988–92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పడమటి జగన్మోహన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, భాస్కర్, శ్రీశైలం, డాక్టర్ ఉపేందర్ శైలజ, అనిత, జ్యోతి, శ్రీదేవి, ముడుపు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అడ్డగూడూరు : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గిడ్డంగుల మాజీ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది మండలాలకు చెందిన పంచాయతీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కొల్లు నర్సిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

వలిగొండ : హత్యకు గురైన కొల్లు నర్సిరెడ్డి కుటుంబానికి సీపీఐ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. ఆదివారం మండలంలోని చిటాపురంలో నిర్వహించిన నర్సిరెడ్డి సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చేగూరి పాపయ్య, బోధ సుదర్శన్, పైల్ల యాదిరెడ్డి, యాదయ్య, అంజయ్య, సత్యనారాయణ, వీరాస్వామి, సుదర్శన్, మహేష్, నర్సింహ, భిక్షపతి, శ్రీను, మహేష్ పాల్గొన్నారు.

రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

అడ్డగూడూరు : మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ –గట్టుసింగారం రోడ్డుపై కల్వర్టులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం లక్ష్మీదేవికాల్వ సర్పంచ్ నారగోని అంజయ్య కల్వర్టుల ఏర్పాటు చేయాల్సిన ప్రాంతంలో తాత్కాలికంగా పైపులు వేయించి మరమ్మతులు చేయించారు. .

నీట మునిగిన పంట పొలాన్ని కాపాడాలి

ఆత్మకూరు(ఎం): నీట మునిగిని పంట పొలాన్ని కాపాడాలని మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన రైతులు బిజ్జాల సోమరాజయ్య, శ్రీనువాస్, చంద్రశేఖర్ ఆదివారం ఐబీ శాఖ అధికారులను కోరారు. ఐబీ శాఖ అధికారులు సందర్శించి నీటిని తరలింపు చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై ఐబీ డీఈ సునిల్‌ప్రసాద్‌ను వివరణ కోరగా ఈదమ్మ కుంటను పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామన్నారు.

పలువురికి ఆర్థికసాయం

భువనగిరి : మండలంలోని బండసోమారం గ్రామానికి చెందిన నల్లమాస అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. భువనగిరి నియోజవర్గ వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాసం పద్మ కృష్ణగౌడ్, ఈరబోయిన జనార్ధన్, ఉప సర్పంచ్ యాట రమేష్,మాజీ సర్పంచ్‌మాదవి అయిలయ్య, మజ్జిగ కుమార్, నరేష్, గొరయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల పరిధిలోని మల్లెపెల్లికి చెందిన సద్దుల వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుమారుడి మిత్రులు ఆదివారం రూ.16 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గర్దాసు మనోహర్, కనకబోయిన నవీన్, ఈతప గణేష్, మోటె వెంకటేష్, బిట్కూరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్ షిప్ డే వేడుకలు



కేక్ కట్ చేస్తున్న స్నేహితులు

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని వాసవి వరపతి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఫ్రెండ్ షిప్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి సంఘం అధ్యక్షుడు ఐడియా శ్రీను, ప్రధానకార్యదర్శి సారాబ్ సంతోష్, వెంకటేష్, రవి, పద్మ, కృష్ణ, రామన్న, వేణు, చందు, నరసింహ మల్లికార్జున్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా స్నేహితుల దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. యువత, విద్యార్థులు, చిన్నారులు ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధి లక్కారం గ్రామంలోని తంగేడువనంలో మొక్కలకు ఫ్రెండ్ షిప్ బ్యాండ్‌లు కట్టి వినూత్నంగా వేడుకలను జరుపుకున్నారు.